రాగిడి లక్ష్మారెడ్డి గెలుపే లక్ష్యంగా పనిచేద్దాం



ఫతేనగర్ ఆత్మీయ సమ్మేళనంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కృష్ణారావు. చిత్రంలో ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి

కూకట్‌పల్లి: మల్కాజిగిరి లోక్‌సభ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి గెలుపే లక్ష్యంగా ఫతేనగర్ డివిజన్‌లో ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు గురువారం ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా రాగిడి లక్ష్మారెడ్డిని పరిచయం చేస్తూ కూకట్‌పల్లి నియోజకవర్గం నుంచి అత్యధిక మెజార్టీతో బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థిని గెలిపించుకుందామని పిలుపునిచ్చారు. ఎన్నో వేల కోట్ల రూపాయలతో బీఆర్ఎస్ పార్టీ హయాంలో నాటి ముఖ్యమంత్రి కేసీఆర్ కూకట్‌పల్లి నియోజకవర్గంతో పాటు తెలంగాణ రాష్ట్రాన్ని దేశంలోనే అగ్రగామి రాష్ట్రంగా నిలబెట్టారని గుర్తు చేశారు. శాంతి భద్రతల విషయంలో అత్యాధునిక టెక్నాలజీతో పోలీస్ కంట్రోల్ రూమ్, ఎక్కడికక్కడ ఫ్లై ఓవర్లు, భూగర్భ డ్రైనేజీ వ్యవస్థతో పాటు సీసీ రోడ్లు, పార్కులు ఇంకా ఎంతో అభివృద్ధి చేశారని తెలిపారు. మురుగునీటి వ్యవస్థను శుద్ధి చేయడానికి ఎస్‌టీపీ ప్లాంట్ల నిర్మాణం చేపట్టామని ఇందుకు నిదర్శనమే ఫతేనగర్‌లో నిర్మించిన ఎస్‌టీపీ ప్లాంట్‌ను చూస్తే అభివృద్ధికి ఆనాటి ముఖ్యమంత్రి కేసీఆర్ ఎంత కృషి చేశారో అర్థం అవుతుందన్నారు. చేసిన అభివృద్ధికి మనం ఓట్లు వేసి బీఆర్ఎస్ పార్టీ ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డికి అత్యధిక మెజార్టీ ఇద్దామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ పండాల సతీష్‌గౌడ్, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

అక్రమ బోర్‌వెల్‌లపై చర్యలు





కాముని చెరువు, కైత్లాపూర్ పరిసర ప్రాంతాల్లో భూగర్భ జలాలను తోడేస్తున్న అక్రమ బోర్‌వెల్‌లపై అధికారులు గురువారం చర్యలు తీసుకున్నారు. రెవెన్యూ, ఇరిగేషన్, జీహెచ్ఎంసీ అధికారులు స్పెషల్ డ్రైవ్ నిర్వహించి 13 బోర్‌వెల్స్‌ను ధ్వంసం చేసి, బాధ్యులపై కేసులు నమోదు చేశారు. -కూకట్‌పల్లి

రాష్ట్ర యువ మోర్చా ఉపాధ్యక్షుడిగా కుమార్‌యాదవ్



ఎంపీ బండి సంజయ్‌ను కలిసి ధన్యవాదాలు తెలుపుతున్న కుమార్‌యాదవ్

ఆల్విన్‌కాలనీ: రాష్ట్ర బీజేపీ యువ మోర్చా ఉపాధ్యక్షుడిగా ఆల్విన్‌కాలనీ డివిజన్‌కు చెందిన కుమార్‌యాదవ్ నియమితులయ్యారు. ఈ సందర్భంగా కుమార్‌యాదవ్ గురువారం పార్టీ రాష్ట్ర కార్యాలయంలో ఎంపీ బండి సంజయ్‌ను మర్యాదపూర్వకంగా కలిసి ధన్యవాదాలు తెలిపారు. రాష్ట్ర కమిటీలో అవకాశం దక్కడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. ఇచ్చిన ఈ బాధ్యతను గొప్ప అవకాశంగా భావించి పార్టీ పటిష్టతకు కృషి చేస్తానన్నారు. రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో ఎంపీ అభ్యర్థుల విజయానికి కృషి చేస్తానని పేర్కొన్నారు. తన నియామకానికి సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలుపుతున్నానని అన్నారు.

ఎవిస్ హాస్పిటల్స్ కొత్త శాఖలతో విస్తరణ



సాక్షి,సిటీబ్యూరో: వాస్క్యులర్ రంగంలో దేశంలోనే అగ్రగామిగా నిలిచిన ఎవిస్ హాస్పిటల్స్ తమ సేవలను మరింత విస్తరించింది. గురువారం కూకట్‌పల్లిలో నూతన శాఖను ప్రారంభించింది. ఆసుపత్రి ఎండీ, ప్రముఖ ఇంటర్వెన్షనల్ రేడియోలజిస్ట్ డాక్టర్ రాజా వి.కొప్పాల లాంఛనంగా కొత్త ఆసుపత్రి సేవలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రస్తుతం తమ ఆసుపత్రి శాఖలు 23కు చేరాయన్నారు. మరిన్ని శాఖల విస్తరణకు కృషి చేస్తున్నామని చెప్పారు. కూకట్‌పల్లిలోనూ నిరంతర సేవలను అందజేయనున్నట్లు పేర్కొన్నారు. వెరికోస్ వెయిన్స్ మరిన్ని ఆధునిక విధానాలను అందుబాటులోకి తేనున్నట్లు పేర్కొన్నారు. క్లాక్స్ చికిత్సతో వెరికోస్ వెయిన్స్‌ను పూర్తిగా తొలగించే ప్రక్రియను ప్రారంభించామన్నారు.అన్ని శాఖల్లో రూ.3500 విలువైన కలర్ డాప్లర్ టెస్ట్‌ను ఉచితంగా చేస్తున్నామన్నారు. మరోవైపు జూబ్లీహిల్స్‌లోని ప్రధాన ఆసుపత్రి భవనాన్ని డైరెక్టర్ సురేఖ రాజా ప్రారంభించారు. ఆసుపత్రి డైరెక్టర్లు టి.శ్రీనివాస్, భరత్, వైభవ్, డాక్టర్ సంపత్, డాక్టర్ మల్లీశ్వరి, డాక్టర్ బిందు తదితరులు పాల్గొన్నారు.

విద్యారంగం-పరిశ్రమల మధ్య అంతరాన్ని తగ్గించే ప్రయత్నం చేస్తాం

'మనూ' వైస్‌చాన్స్‌లర్ ప్రొఫెసర్ సయ్యద్ ఐనుల్ హసన్

రాయదుర్గం: విద్యారంగం-పరిశ్రమల మధ్య అంతరాన్ని తగ్గించే ప్రయత్నం చేస్తున్నామని మౌలానా ఆజాద్ జాతీయ ఉర్దూ విశ్వవిద్యాలయం వైస్‌చాన్స్‌లర్ ప్రొఫెసర్ సయ్యద్‌ఐనుల్ హసన్ పేర్కొన్నారు . 'జష్న్-ఏ-బహారన్' ఉత్సవాల్లో భాగంగా గురువారం యూనివర్సిటీలో చివరి సెమిస్టర్ చదివే విద్యార్థుల కోసం ప్రత్యేకంగా జాబ్ ఫెస్ట్‌ను నిర్వహించారు. ఈ ఫెస్ట్‌ను ప్రారంభించిన ఆయన మాట్లాడుతూ ఉర్దూ విశ్వవిద్యాలయంలో చదివే విద్యార్థులందరికీ ఉపాధి అవకాశాలు కల్పించాలనే లక్ష్యంతో పనిచేస్తున్నామన్నారు. చివరి సెమిస్టర్ విద్యార్థులు వృత్తిపరమైన రంగంలోకి సజావుగా మారడానికి జాబ్‌ఫెస్ట్ కీలకమైన వేదికగా ఉపయోగపడాలనే లక్ష్యంతో ఈ ఫెస్ట్‌ను ఏర్పాటు చేశామన్నారు. జాబ్‌ఫెస్ట్‌లో 150 మంది విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొనడం విశేషం.

ట్రిపుల్‌ఐటీ విద్యార్థికి చాణక్య ఫెలోషిప్



జ్యువెల్ బెన్నీ

రాయదుర్గం: ట్రిపుల్‌ఐటీ హైదరాబాద్ పరిశోధక విద్యార్థి జ్యువెల్ బెన్నీకి మాస్ హెల్త్‌కేర్ మానిటరింగ్ సొల్యూషన్ కోసం చాణక్య ఫెలోషిప్‌ను గెలుచుకున్నారు. ఒకేసారి బహుళ రోగుల హృదయ స్పందన రేటు, శ్వాసరేటును గుర్తించడం గురించి ఆలోచించేలా చేశారు. రాడార్ ఆధారిత మాస్ మానిటరింగ్ సిస్టమ్‌ను అండర్ గ్రాడ్యుయేట్ ట్రిపుల్‌ఐటీ హైదరాబాద్ పరిశోధకుడు జ్యువెల్ బెన్నీకి అవకాశం లభించింది. అతనికి ఐహబ్ అనుభూతి ట్రిపుల్‌ఐటీ ఢిల్లీ ఫౌండేషన్ అందించే చాణక్య ఫెలోషిప్‌ను పొందడంలో సహాయపడింది.

నైట్ బజార్‌కు మహర్దశ


- మూడు ఎకరాలలో 119 స్టాల్స్, ఒక స్టేజి తో నైట్‌బజార్
- నిరుపయోగంగా ఉన్న నైట్ బజార్‌ను వాడుకలోకి తేనున్న అధికారులు.
- 119 స్టాల్స్‌ను స్వయం సహాయక సంఘాల మహిళలకు కేటాయింపు
- నైట్‌బజార్ గోడలపై ఆకట్టుకుంటున్న చిత్రాలు



మాదాపూర్‌లోని నైట్‌బజార్‌లో ఏర్పాటు చేసిన స్టాల్స్

మాదాపూర్: మాదాపూర్ శిల్పారామంలో వద్ద ఏర్పాటు చేసిన నైట్‌బజార్ నిరుపయోగంగా మారింది. మూడు ఎకరాలలో ప్రతిష్టాత్మకంగా నిర్మించిన నైట్‌బజార్ చేనేత, హస్త కళాకారులతో పాటు మరిన్ని ఉత్పత్తులు తయారు చేసి అమ్మకాలు జరుపుకునే వారికి కేటాయించారు. నాలుగు భాగాలుగా (ఆధునిక జోన్, సుల్తానేట్, అజ్‌మా, వేదిక్ జోన్)లుగా ఏర్పాటు చేసిన నైట్ బజార్ సందర్శకులను ఆకట్టుకునేందుకు శని, ఆది వారాలలో శిల్పారామంతో పాటు నైట్ బజార్ స్టేజిపై సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు. వీటితో పాటు ఫుడ్ ఫెస్టివల్స్‌లతో పాటు వినూత్న పద్ధతిలో నైట్ బజార్‌ను అభివృద్ధి చేసేందుకు మరిన్ని కార్యక్రమాలను నిర్వహించారు. కళాకారులకు వ్యాపారం చేసుకునేందుకు స్టాల్స్‌ను అధికారులు కేటాయించారు. కొంతకాలం తరువాత అద్దె కట్టడం లేదని కోర్టు ద్వారా ఖాళీ చేయించారు. అప్పటి నుంచి నైట్ బజార్ నిరుపయోగంగా మారింది. రాత్రి సమయాలలో సందర్శకులను ఆకట్టుకునే విధంగా, ఐటీ ప్రాంతం కావడంతో వారు సేద తీరేవిధంగా స్టాల్స్, రెస్టారెంట్‌లను ఏర్పాటు చేసినప్పటికి అది కొంతకాలానికే పరిమితం అయ్యింది.

- నైట్‌బజార్‌లో షాపింగ్‌కి వచ్చిన వారికి చిన్న పిల్లలు ఆడుకోవడానికి ప్రత్యేకంగా చిన్నారుల జోన్‌ను ఏర్పాటు చేశారు. అది వాడుకలో లేకపోవడం వల్ల చిన్నారుల కోసం ఏర్పాటు చేసిన వస్తువులు అన్ని పాడయిపోయాయి.
- సందర్శకులను ఆకట్టుకునేందుకు వాటర్ ఫౌంటెయిన్‌ను ఏర్పాటు చేసినప్పటికి నిరుపయోగంగా మారింది. నిర్వాహణ లేకపోవడం వల్ల ఎక్కడ పడితే అక్కడ చెత్తాచెదారంతో నైట్‌బజార్ చీద్రంగా మారింది.



గోడలపై ఆకట్టుకుంటున్న చిత్రాలు

సీఎం ఆదేశం మేరకే..

- శిల్పారామం ప్రక్కన నిరుపయోగంగా ఉన్న నైట్‌బజార్‌ని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఇటీవలే సందర్శించారు.
- మహిళా శక్తి పథకంలో భాగంగా స్వయం సహాయక సంఘాల మహిళల ఉత్పత్తులకు మార్కెటింగ్ సదుపాయం కల్పించేందుకు ఏర్పాటు చేయాలని అదికారులకు ఆదేశం ఇచ్చారు.
- 2017 నుంచి నిరుపయోగంగా ఉన్న నైట్‌బజార్ లోని 119 స్టాల్స్‌ను మహిళలు మార్కెటింగ్ చేసుకునేందుకు కేటాయించనున్నారు.
- రైతు బజార్‌ల స్వయం సహాయక మహిళా సంఘాలు తయారు చేసిన ఉత్పత్తులను మార్కెటింగ్ చేసుకునేలా స్టాల్స్‌ను తీర్చిదిద్దనున్నారు.
- పూర్తిగా మహిళలకు మాత్రమే స్టాల్స్‌ను కేటాయించనున్నారు.
- సంబంధిత శాఖల సమన్వయంతో పనులను వేంటనే చేసి మహిళలకు స్టాల్స్ అందించనున్నారు.





నిరుపయోగంగా ఉన్న స్టేజి, వాటర్ ఫౌంటైన్

కూరగాయల ధరలు



కూకట్‌పల్లి: కూకట్‌పల్లి రైతు బజార్‌లో కూరగాయల ధరలు కిలో రూపాయల్లో.. టమాట 17, వంకాయ 18, బెండకాయ 40, పచ్చిమిర్చి 55, బజ్జిమిర్చి 35, కాకరకాయ 35, బీరకాయ 28, క్యాబేజి 18, బీన్స్ 45, క్యారెట్ 23, గోబిపువ్వు 18, దొండకాయ 23, చిక్కుడుకాయ 50, గోరుచిక్కుడు 28, బీట్‌రూట్ 23, క్యాప్సికం 65, ఆలుగడ్డ 33, కీరా 20, దోసకాయ 18, సొరకాయ 9, పొట్లకాయ 13, కంద 65, ఉల్లిపొరక 35, ఉల్లిగడ్డ 22, మామిడికాయ 10 నుంచి 15, అరటికాయ 8 నుంచి 9, చామగడ్డ 35, ముల్లంగి 4 నుంచి 6, చిలగడ దుంప 16, గుమ్మడికాయ 40, నిమ్మకాయలు 55 నుంచి 60, మునగకాయలు 5 నుంచి 6, బొప్పాయి 40, పుట్టగొడుగులు 40, ఎండుమిర్చి 200, అల్లం 180, వెల్లుల్లి 200, చింతపండు 140, పండుమిర్చి 80, ఉసిరి 40, వేరుశెనగ నూనె 165, పామాయిల్ నూనె 97లుగా ఉన్నాయి.

హనుమాన్ ఆలయంలో ప్రత్యేక పూజలు

బాలానగర్: బాలానగర్ డివిజన్‌లోని బాలానగర్ చౌరస్తాలోని జీహెచ్ఎంసీ 2 జీహెచ్‌కే ప్లాట్స్ ఆవరణలోని హనుమాన్ దేవాలయ నిర్మాణ పనులను బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు గురువారం ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దేవాలయం పనులను త్వరగా పూర్తి చేయాలని తెలిపారు. యువతను ఆధ్యాత్మికం వైపు పయనించేలా పలు ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బాలానగర్ డివిజన్ ఇన్‌చార్జి రమేష్, జనరల్ సెక్రటరీ లక్ష్మణ్, జిల్లా కార్యవర్గ సభ్యులు శ్రీశైలం, ఓబీసీ అధ్యక్షుడు రాజేందర్, బీజేవైఎం నాయకులు సమంత్, రూప, సిద్ధు, దేవాలయ కమిటీ సభ్యులు పుష్పగౌడ్, కౌసల్యగౌడ్, సరళ, నరేందర్, శ్రీను, శ్రీనుగౌడ్, మోహన్, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కు అందజేత



లబ్ధిదారుడికి చెక్కును అందజేస్తున్న జగదీశ్వర్‌గౌడ్

ఆల్విన్‌కాలనీ: వివేకానందనగర్ డివిజన్ రాజీవ్ గృహకల్పలో నివసించే సీహెచ్. ఆంజనేయులు అత్యవసర వైద్య చికిత్స నిమిత్తం ముఖ్యమంత్రి సహాయ నిధికి దరఖాస్తు చేసుకున్నారు. ఈ మేరకు మంజూరైన రూ.1.30లక్షల చెక్కును గురువారం శేరిలింగంపల్లి కాంగ్రెస్ ఇన్‌చార్జి జగదీశ్వర్‌గౌడ్ లబ్ధిదారుడికి అందజేశారు.

యువత రాజకీయాల్లో మరింత రాణించాలి

ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి



దొడ్ల రామకృష్ణగౌడ్‌కు కండువా కప్పి కాంగ్రెస్‌లోకి ఆహ్వానిస్తున్న సీఎం రేవంత్‌రెడ్డి, రంజిత్‌రెడ్డి

ఆల్విన్‌కాలనీ: సమాజ శ్రేయస్సు కోసం యువత ముందుకు రావాలని.. రాజకీయాల్లో యువత రాణించినప్పుడే రాష్ట్ర పురోగతి సాధిస్తుందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. ఆల్విన్‌కాలనీ డివిజన్‌కు చెందిన యువనేత దొడ్ల రామకృష్ణగౌడ్‌ను చేవెళ్ల లోక్‌సభ అభ్యర్థి రంజిత్‌రెడ్డి గురువారం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి పరిచయం చేశారు. అనంతరం రామకృష్ణగౌడ్‌కు కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. రంజిత్‌రెడ్డి విజయానికి కృషి చేయాలని ముఖ్యమంత్రి సూచించారు.

నేడు బాబు జగ్జీవన్‌రాం జయంతి వేడుకలు

హాజరుకానున్న ఎమ్మెల్యే కృష్ణారావు

మూసాపేట: కూకట్‌పల్లి నియోజకవర్గంలో బాబు జగ్జీవన్‌రాం జయంతి సందర్భంగా శుక్రవారం జరిగే కార్యక్రమాల్లో కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు పాల్గొనునున్నట్లు ఎమ్మెల్యే కార్యాలయం సిబ్బంది ఓ ప్రకటనలో తెలిపారు. ఉదయం 7.30గంటలకు కూకట్‌పల్లి రామాలయంలో పూజా కార్యక్రమం అనంతరం కూకట్‌పల్లి ప్రకాష్‌నగర్‌లోని భాస్కర్ అపార్టుమెంట్ వద్ద, మూసాపేట గూడ్స్‌షెడ్ రోడ్డు, బాలానగర్ నర్సాపూర్ చౌరస్తా, బోయినపల్లి వార్డు కార్యాలయం వద్ద జయంతి వేడుకల్లో పాల్గొంటారని పేర్కొన్నారు. అనంతరం బేగంపేట, వాత్సల్య గెస్ట్ హౌస్ దగ్గర ఉదయం 9 గంటలకు మల్కాజ్‌గిరి ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డితో డివిజన్ కార్యకర్తలతో ముఖాముఖి కార్యక్రమం ఉంటుందని తెలిపారు.

వెల్‌నెస్ సెంటర్‌ను ప్రారంభించిన మంత్రులు



గచ్చిబౌలిలో ఓఘ వెల్నెస్ సెంటర్ ప్రారంభోత్సవంలో సైకిల్ తొక్కుతున్న మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి

గచ్చిబౌలి: ఒకే వేదికపై యోగ, జిమ్, వెల్నెస్ సెంటర్‌ను 'ఓఘ వెల్నెస్' పేరిట అందుబాటులోకి తీసుకొచ్చారు. గచ్చిబౌలిలో గురువారం రాష్ట్ర రోడ్ల భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి, ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఓఘ వెల్నెస్ సెంటర్‌ను ప్రారంభించారు. ఐటీ ఉద్యోగులకు ఇలాంటి కేంద్రాల ద్వారా ఒత్తిడికి ఉపశమనం అని ఓఘ వెల్నెస్ ఎం.డి. డాక్టర్ సంధ్య పేర్కొన్నారు. ప్రారంభోత్సవంలో మంత్రులతో పాటు సినీ నటి డింపుల్ హయతి, హీరో వెంకట్, గీతా భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

మినీ అబ్జర్వేటరీ కేంద్రం ఏర్పాటు

రాయదుర్గం: హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలో మినీ అబ్జర్వేటరీ కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. హెచ్‌సీయూలోని స్కూల్ ఆఫ్ ఫిజిక్స్ పూర్వ విద్యార్థుల జ్ఞాపకార్థం దీన్ని ఏర్పాటు చేశారు. హెచ్‌సీయూలోని స్కూల్ ఆఫ్ ఫిజిక్స్ విభాగం 1986 పూర్వ విద్యార్థి డాక్టర్ నందివాడ రత్నశ్రీ పేరు మీద మినీ అబ్జర్వేటరీని ఏర్పాటు చేశారు. ఆమె 2021 వరకు న్యూఢిల్లీలోని జవహర్‌లాల్ నెహ్రూ ప్లానిటోరియం డైరెక్టర్‌గా పని చేశారు. ఆతర్వాత కోవిడ్ సమస్యలతో ఆమె మృతి చెందారు. దీంతో స్కూల్ ఆఫ్ ఫిజిక్స్ కొత్త భవనం టెర్రస్‌పై మినీ అబ్జర్వేటరీని ఏర్పాటు చేశారు. దీన్ని హెచ్‌సీయూ వైస్‌చాన్స్‌లర్ ప్రొఫెసర్ బీజేరావు చేతుల మీదుగా బుధవారం రాత్రి ప్రారంభించారు. పూర్వ విద్యార్థి డాక్టర్ నందివాడ రత్నశ్రీ జ్ఞాపకార్థం ఈ అబ్జర్వేటరీకి పేరు పెట్టారు.



కార్యక్రమంలో పాల్గొన్న వీసీ ప్రొఫెసర్ బీజేరావు, పూర్వవిద్యార్థులు

కూరగాయల ధరలు

శేరిలింగంపల్లి: నల్లగండ్ల మార్కెట్‌లో కూరగాయల ధరలు కిలో రూపాయల్లో... టమాట 25, పచ్చిమిర్చి 70, బెండ 50, కాకర 60, దొండ 40, దోస 30, ఆలు 35, చామ 60, కీర 30, బీర 50, వంకాయ 30, గోకర 50, బీన్స్ 70, బీట్‌రూట్ 40, క్యాప్సికమ్ 70, క్యాబేజీ 30, క్యారెట్ 40, చిక్కుడు 70, ఉల్లి 25(కేజీ), ములక్కాయలు (2)10 , క్యాలీఫ్లవర్ (1) 30, సొరకాయ (కేజీ) 20, అల్లం 150, వెల్లుల్లి 200.

ట్రిపుల్‌ఐటీ లో టెక్ స్టార్టప్ కోహోర్ట్ ప్రారంభం

రాయదుర్గం: ట్రిపుల్‌ఐటీ హైదరాబాద్‌లో టెక్ స్టార్టప్ కోహోర్ట్‌ను గురువారం పారంభించారు. ట్రిపుల్‌ఐటీ హైదరాబాద్‌లోని సెంటర్ ఫర్ ఇన్నోవేషన్ అండ్ ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్ (సీఐఈ), రాయల్ అకాడమీ ఆఫ్ ఇంజనీరింగ్ సంయుక్తంగా యూకే కోసం టెక్ స్టార్టప్ కోహోర్ట్‌ను ప్రారంభించడం విశేషం. స్థిరమైన అభివృద్ధి లక్ష్యాల డొమైన్‌లలో 8 స్టార్టప్‌లు ఎంపిక చేశారు. ఈ కార్యక్రమంలో భారతదేశంలో మార్గదర్శకత్వం, యూకేలోని అవకాశాలు, పెట్టుబడిదారుల అన్వేషించుకోవడానికి దోహదపడుతుంది. సీఐఈ యూకే ప్రోగ్రామ్‌కు భారతీయ భాగస్వామిగా వ్యవహరిస్తుంది.

న్యాక్‌కు అచీవ్‌మెంట్ అవార్డ్ ఫర్ కన్‌స్ట్రక్షన్



అవార్డును అందుకున్న న్యాక్ డైరెక్టర్ శాంతిశ్రీ

మాదాపూర్: మాదాపూర్‌లోని న్యాక్ (నేషనల్ అకాడమి ఆఫ్ కన్‌స్ట్రక్షన్) విశ్వకర్మ అవార్డుల ప్రదానోత్సవంలో భాగంగా అచీవ్‌మెంట్ అవార్డు ఫర్ కన్‌స్ట్రక్షన్ అవార్డును న్యాక్ అందుకుంది. నిర్మాణ పరిశ్రమ అభివృద్ధి మండలి ప్రణాళిక సంఘం (సీఐడీసీ) 15వ అవార్డుల కార్యక్రమంలో భాగంగా న్యాక్‌కు అందించింది. 2023-24 లో 27,532 మందికి నిర్మాణ సంబంధిత శిక్షణా కార్యక్రమాలను నిర్వహించినందుకు ఈ అవార్డును అందజేశారు.

నల్లగండ్లలో చలివేంద్రం ప్రారంభం



శేరిలింగంపల్లి: శేరిలింగంపల్లి నల్లగండ్లలో హోప్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో చలివేంద్రాన్ని ఏర్పాటు చేశారు. గురువారం ఫౌండేషన్ చైర్మన్ కొండా విజయ్ కుమార్ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేసవిలో ప్రజల దాహార్తి తీర్చేందుకు హోప్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పలు చోట్ల చలివేంద్రాలు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. చందానగర్, నల్లగండ్ల, గచ్చిబౌలి ప్రాంతాల్లో లివేంద్రాలను ఏర్పాటు చేస్తామని వివరించారు. ఈ కార్యక్రమంలో స్థానికులు ఘాలి కృష్ణ, విజయేందర్‌రెడ్డి, రెడ్డి ప్రవీణ్‌రెడ్డి, మధుసూదన్‌రెడ్డి, మల్లేష్ యాదవ్, మురళి తదితరులు పాల్గొన్నారు.

కష్టపడి పనిచేస్తే 400 సీట్లు బీజేపీకి ఖాయం

గచ్చిబౌలి: కార్యకర్తలు కష్టపడి పనిచేస్తే దేశంలో బీజేపీకి 400 సీట్లు రావడం, మళ్ళీ నరేంద్రమోదీ ప్రధాని కావడం ఖాయమని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు రవికుమార్‌యాదవ్ స్పష్టం చేశారు. శేరిలింగంపల్లి బీజేపీ డివిజన్ సమీక్షా సమావేశాన్ని మసీదుబండలోని బీజేపీ కార్యాలయంలో గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాయకులు, కార్యకర్తలు కలిసి కట్టుగా పని చేస్తే బీజేపీ గెలుపును చేవెళ్ళలో అడ్డుకోవడం ఎవరికీ సాధ్యం కాదన్నారు. శేరిలింగంపల్లి చేవెళ్ళ పార్లమెంటు పరిధిలో అతిపెద్ద నియోజకవర్గం కావడంతో ఇక్కడే అత్యధిక మెజార్టీ సాధించాల్సిన అవసరం ఉందన్నారు. సమావేశంలో బీజేపీ పార్లమెంటు ఇన్‌చార్జి మల్లారెడ్డి, అనితారెడ్డి, రాఘవేంద్రరావు పాల్గొన్నారు.

సంపులో పడి ఓ యువకుడి మృతి

మూసాపేట: ఇంటి సంపులో పడి ఓ యువకుడు మృతి చెందిన ఘటన కూకట్‌పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో గురువారం చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. బాలాజీనగర్ డివిజన్ పరిధిలోని రాఘవేంద్ర సొసైటీలో కనకరాజు(25) తల్లితో పాటు జీవిస్తున్నాడు. రాత్రి సమయంలో ఇంట్లో ఉన్న సంపులో నీరు తీస్తుండగా ప్రమాదవశాత్తు సంపులో పడి చనిపోయాడు. అతను ఫీట్స్‌తో బాధపడుతున్నాడు. సంపులో పడటంతో ఫీట్స్ వచ్చి చనిపోయి ఉండవచ్చని పోలీసులు భావిస్తున్నారు. కనకరాజు మృతిపై కుటుంబ సభ్యులు ఎలాంటి అనుమానాలు వ్యక్తం చేయలేదని, తల్లి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామని పోలీసులు తెలిపారు.

ఉరి వేసుకొని యువకుడి ఆత్మహత్య

మూసాపేట: చీరతో ఉరేసుకుని ఓ యువకుడు మృతి చెందిన ఘటన కూకట్‌పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో గురువారం చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ఖమ్మం జిల్లాకు చెందిన టజు షాజహాన్(30) కూకట్‌పల్లి భాగ్యనగర్ కాలనీలోని సంధ్య అపార్ట్‌మెంట్‌లో తల్లితో పాటు నివాసం ఉంటూ ప్రైవేట్ ఉద్యోగం చేస్తూ జీవనం సాగిస్తున్నారు. ఇతడి తండ్రి యాకూబ్ వలి చనిపోయాడు. తల్లి డ్యూటీకి వెళ్లి వచ్చి ఇంటి తలుపు తట్టి చూడగా ఎంతకీ తెరవకపోవడంతో వాచ్‌మెన్ వచ్చి కిటికీలో నుంచి చూడగా చీరతో ఉరేసుకుని చనిపోయిఉన్నాడు. అయితే ఎడమ చేతికి పదునైన ఆయుధంతో కోసుకుని ఉరేసుకుని చనిపోయాడని పోలీసులు తెలిపారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామని పోలీసులు తెలిపారు.

గుర్తు తెలియని యాచకురాలి మృతి

హఫీజ్‌పేట్ : ఓ గుర్తు తెలియని వృద్ధ యాచకురాలు మృతి చెందిన సంఘటన చందానగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన మేరకు.. లింగంపల్లి ఎంఎంటీఎస్ రైల్వే స్టేషన్ 6వ నెంబర్ ఫ్లాట్ ఫారం వైపు ఉన్న పార్కింగ్ స్థలంలో గుర్తు తెలియని యాచకురాలు (65) గురువారం పడి ఉన్నట్లు పోలీసులకు సమాచారం అందింది. దీంతో పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని పరిశీలించారు. అప్పటికే ఆమె మృతి చెందిందని నిర్ధారించారు. మృత దేహాన్ని గాంధీ ఆసుపత్రికి తరలించారు.

'పాటపై తూటా' సదస్సు

రామచంద్రాపురం(పటాన్‌చెరు): హైదరాబాదులోని సుందరయ్య విజ్ఞాన్ కేంద్రంలో నిర్వహించనున్న 'పాటపై తూటా' సదస్సును విజయవంతం చేయాలని గద్దర్ కుమారుడు సూర్యం పిలుపునిచ్చారు. గురువారం తెల్లాపూర్‌లోని గద్దర్ విగ్రహం వద్ద సదస్సుకు సంబంధించిన పోస్టర్‌ను ఆయన ఆవిష్కరించారు. అనంతరం మాట్లాడుతూ 1997 ఏప్రిల్ 6న తన తండ్రిపై కాల్పులు జరిగిన రోజన్నారు. దానిని పురస్కరించుకుని శనివారం సదస్సు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో స్వతంత్ర కౌన్సిలర్ కొల్లూరి భరత్, మాజీ సర్పంచ్ కుమార్ గౌడ్, సొసైటీ చైర్మన్ బుచ్చిరెడ్డి, నాయకులు రవి, శ్రీనివాస్, సుదర్శన్, నగేష్, విక్రమ్ తదితరులు పాల్గొన్నారు.